వినియోగదారుల హక్కులు కాపాడాలి

తొర్రూరు, డిసెంబర్ 25 : వినియోగదారుల హక్కులను కాపాడాలని డీసీఐసీ జిల్లా కన్వీనర్ వింజమూరి సుధాకర్ అన్నారు. వినియోగదారుల సమాచార కేంద్రం ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులపై సోమవారం డివిజన్ కేంద్రంలోని యతిరాజరావు పార్క్‌లో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారుల హక్కులను కాపాడేందుకు 1986లో చట్టం అమలులోకి వచ్చిందన్నారు. 2019లో మార్పులు చేసి వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంగా రూపొందించారన్నారు. డిజిటల్ పేమెంట్లు, క్యూఆర్ కోడ్, మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు జరిపే సమయంలో వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతినిధులు జానీ, మైస శ్రీనివాస్, విష్ణువర్ధన్, పట్టాభి లక్ష్మయ్య పాల్గొన్నారు.

10 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత
ఇద్దరిపై కేసు నమోదు

నెల్లికుదురు, డిసెంబర్ 25 : అక్రమంగా నిల్వ చేసిన 10 క్వింటాళ్ల నల్లబెల్లాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై క్రాంతి కిరణ్ కథనం ప్రకారం.. మండలంలోని వస్రాతండాకు చెందిన గుగులోత్ పద్మ, రవి కుమార్ ఇంట్లో అక్రమంగా నల్లబెల్లం నిల్వ చేసినట్లు పక్కాగా అందిన సమాచారం మేరకు సోమవారం పోలీసులు వారి ఇళ్లలో సోదాలు చేయగా, 20 బస్తాల్లో నిల్వ చేసిన 10 క్వింటాళ్ల నల్లబెల్లం దొరికింది. బెల్లం విలువ రూ.లక్ష ఉంటుందని, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో రెండు గేదెల మృతి

పెద్దవంగర, డిసెంబర్ 25 : రోడ్డు ప్రమాదంలో రెండు గేదెలు మృతి చెందిన ఘటన మండలంలో సోమవారం తెల్లవారుజామున జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. వలిగొండ–తొర్రూరు ప్రధాన రహదారిపై మోత్యాతండా జీపీ శంకర్‌తండా సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీ కొని సూర్యాపేట జిల్లా జలాల్‌పురం గ్రామంలోని ఎల్లయ్యకు చెందిన రెండు గేదెలు మృతి చెందాయి. ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

గార్ల, డిసెంబర్ 25 : ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారించాలని తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యదర్శి గంగావత్ శ్రీనివాస్‌నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ..సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, ఓపీఎస్‌ను పునరుద్ధరించాలన్నారు. ఖాళీ ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు.

అయ్యప్ప స్వాముల కుటీరం కోసం సాయం

నర్సింహులపేట, డిసెంబర్ 25 : మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం సన్నిధిలో అయ్యప్ప భక్తులకు కుటీర నిర్మాణం కోసం సోమవారం దాతలు ఆర్థిక సాయం అందజేశారు. ఎనగండ్ల కృష్ణారెడ్డి రూ.లక్ష, గూడూరు కనకం గురుస్వామి రూ. 50వేలు, మాజీ సర్పంచ్ దామోదర్ రెడ్డి రూ. 25 వేలు ప్రకటించారు. గురుస్వాములు యాదగిరి, రమేశ్, మధు, స్యాములు గణేశ్, వెంకన్న పాల్గొన్నారు.

చెక్కు అందిస్తున్న కృష్ణారెడ్డి

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్ -1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **వాంకుడోత్ అచ్చమ్మ** W/o : **వెంకట్రామ్**, వయస్సు : 58సం॥లు, వృత్తి :గృహిణి, నివాసం : ఇస్రాతండ, కస్నాతండ, డోర్నకల్ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇమ్మటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరైనానూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద హామీన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

గ్రామపంచాయతీ కస్నాతండ (పూర్వపు గ్రామపంచాయితీ గొల్లచెర్ల) మండలం, మండల పరిషత్తు, డోర్నకల్, జిల్లా జిల్లా పరిషత్తు మహబూబాబాద్ మరియు జిల్లా రిజిష్టారు వరంగల్, సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలోని గల గొల్లచెర్ల రెవిన్యూ గ్రామ పరిధిలోని కస్నాతండ గ్రామములోని గ్రామపంచాయతీ డోర్ నెం. 6-70/1, (Assessment No. 41) **డాక్యుమెంట్ నెం. 5405/2023** నకు సంబంధించిన RCC కప్పు గల గృహము నిర్మిత విస్తీర్ణము : 580.50 చ॥ఫీట్లు, గృహముతో సహా మొత్తం ఖాళీ స్థల విస్తీర్ణము : 200 చ॥గ॥=167.22చ॥మీ॥గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు:** సిసి రోడ్డు, **పడమర :** స్వామి గృహము, **ఉత్తరము** : హతిరామ్ గారి గృహము, **దక్షిణము :** మోహన్ గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

PUBLIC NOTICE

Under the intructions of my client M/s. Shriram Finance Limited Thorrur Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Chirra Asha S/o Shayam Kumar Resident of H.No. 1-60, Chinthala Colony, Kommulavancha Village and Mandal of Narsimhulapet, Mahabuababd Dist. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

గ్రామ పంచాయతీ నెల్లికుదురు మండలం, మండల పరిషత్తు నెల్లికుదురు, జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్ మరియు జిల్లా రిజిష్టారు వరంగల్, సబ్ రిజిష్టారు మహబూబాబాద్ వారి పరిధిలో గల నెల్లికుదురు గ్రామములోని ఖాళీ స్థల సర్వే నెం. 341 మింజరులే ఖాళీ స్థల విస్తీర్ణం 144.00 చ.గ.లు సమము 120.40 చ.మీ.లు ఇందు ఎలాంటి నిర్మాణములు, కట్టడములు లేవు. దీనికి హద్దులు తూర్పు: యేడి. జమీన్ బేగం గారి స్థలం, పడమర: 12 ఫీట్ల ప్రపోజ్డ్ రోడ్డు, ఉత్తరం: శేనిగిశెట్టి వెంకన్న గారి స్థలము, దక్షిణం: గుండ్లపల్లి శ్రీను గారి స్థలము.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

- జిల్లావ్యాప్తంగా ఘనంగా యేసుక్రీస్తు జన్మదిన వేడుకలు
- చర్చిల్లో క్రైస్తవుల ప్రత్యే ప్రార్థనలు, కేక్‌లు కట్ చేసి సంబురాలు
- క్రీస్తు సందేశం వినిపించిన పాస్టర్

ఘనంగా క్రిస్మస్

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని కోర్టు సెంటర్‌లో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్

చిన్నగూడూరు : చర్చిలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే రామచంద్రునాయక్

తొర్రూరు : చర్చిలో కేక్‌కట్ చేస్తున్న క్రిస్టియన్లు

మహబూబాబాద్: బిలీవర్స్ చర్చిలో కొవ్వొత్తులతో ప్రార్థనలు చేస్తున్న క్రిస్టియన్లు

యేసుక్రీస్తు జన్మదిన వేడుకలు జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగాయి. సోమవారం ఉదయం నుంచే క్రైస్తవులు చర్చిలకు వెళ్లి ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకొన్నారు. కేక్ కటింగ్ చేసి హ్యాపీ క్రిస్మస్, మెర్రీ క్రిస్మస్ అంటూ ఒకరి కొక రు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఏసు ప్రభువును కొలు స్తూ పాటలు పాడారు. పాస్టర్లు, మత పెద్దలు ఏసుక్రీస్తు శాంతి సందేశాన్ని వినిపించారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు. చర్చిల వద్ద క్రిస్టియన్లు సరదాగా సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. మహబూబాబాద్ జిల్లాకేంద్రలోని కోర్టు సెంటర్ జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, జిల్లా కోర్టు జడ్జిచంద్రశేఖర్ ప్రసాద్ పాల్గొని కేక్‌కట్ చేశారు. కేసముద్రం మండలం ఎన్టీఆర్ నగర్ కాలనీలోని చర్చిలో ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ పాల్గొని ప్రార్థనలు చేశారు. డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రూనాయక్ చిన్నగూడూరు మండలంలోని విస్సంపల్లి, చిన్నగూడూరు గ్రామాల చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. డోర్నకల్ సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో చర్చి ప్రాంగణం కిటకిటలాడింది. పాస్టర్ కాలేం దైవ సందేశం వినిపించారు. తొర్రూరు పట్టణంలోని బిలీవర్స్ ఈస్టర్ను చర్చి, సెయింట్‌పాల్ చర్చి, ఈఎస్ఐ చర్చిల్లో, మహబూబాబాద్ పట్టణం స్టేషన్ రోడ్డులోని సీఎస్ఆర్ చర్చి, మందుల బజార్ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కురవి మండలం ఉప్పరిగూడెంలో పాస్టర్ జాన్ మార్క్ దైవ సందేశం అందించారు. నెల్లికుదురు మండల కేం ద్రంలోని ఇంటీరియర్ బాప్టిస్ట్ చర్చిలో నిరుపేద క్రిస్టియన్లకు దుప్పట్లు పంపిణీ చేశారు. నర్సింహులపేట మండలకేంద్రంతోపాటు కౌసల్యదేవిపల్లి, కొమ్ములవంచ గ్రామాల్లోని చర్చిల్లో పేదలకు దుస్తులు అందజేశారు. మండలకేంద్రంలో జరిగిన క్రిస్మస్ ర్యాలీలో బీఆర్ఎస్ నాయకుడు ఎండీ ఖాజమియా పాల్గొన్నారు. బయ్యారం, గార్ల మండలాలు, మరిపెడ మండలకేంద్రంతోపాటు ఎల్లంపేట, వీరారం, తానంచర్ల, రాంపూరం, పురుషోత్తమాయగూడెం, దంతాలపల్లి మండలంలోని పెద్ద ముప్పారం, కుమ్మరికుంట్ల, దంతాలపల్లి, దాట్ల, రేపోణి గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. దంతాలపల్లి మండల కేంద్రంలోని బిలివర్స్ ఈస్టన్ చర్చి సంఘం కాపరి కృపానందం ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. పెద్ద వంగర మండలంలోని కొరిపెల్లి చర్చిలో సర్పంచ్ శోభ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేసీఆర్ పాలనలోనే పండుగలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు.

-నమస్తే, నెట్‌వర్క్

బయ్యారం : చర్చిలో కేక్‌కట్ చేస్తున్న క్రైస్తవులు

డోర్నకల్ సీఎస్ఐ చర్చిలో సందేశం అందిస్తున్న పాస్టర్ కాలేం , పాల్గొన్న క్రైస్తవులు

నెల్లికుదురు : ప్రార్థన చేస్తున్న క్రిస్టియన్లు

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని బిలీవర్స్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న మత పెద్దలు

నర్సింహులపేట: క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవుల ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు ఖాజమియా

గీతాశ్లోక కంఠస్థ పోటీలు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 25 : పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు గీతా శ్లోక కంఠస్థ పోటీలను నిర్వహించారు. భగవద్గీత మూడో అధ్యాయం కర్మ సన్యాస యోగంలో శ్లోకాలను పఠించారు. న్యాయ నిర్ణేతలుగా రాములు, వెంకటయ్య, వెంకటాచార్యులు వ్యవహరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, కృష్ణమూర్తి, కాంతారావు పాల్గొన్నారు.

మహిళ మృతి

మొగుళ్లపల్లి, డిసెంబర్ 25 : మండలంలోని ఇప్పలపల్లికి చెందిన దొనగోని మంజుల (32) చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం ఈ నెల 22న ఇంట్లో గ్యాస్ స్టవ్ ఆన్‌చేసి ఆలస్యంగా లైటర్ వెలిగించడంతో ఆమెకు మంటలు అంటుకున్నాయి. కుటుంబ సభ్యులు మంటలార్పి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. భర్త లవకుశ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సేవాభావాన్ని అలవర్చుకోవాలి



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 25 : సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాప సీతయ్య అన్నారు. అటల్ బీహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప నాయకుడు వాజ్‌పేయి అని, నదులను అనుసంధానం చేసి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచందర్‌రావు, శ్రీనివాస్, మోసంగి మురళి, రవీందర్, నరేశ్, సందీప్, భద్రయ్య, సురేందర్ పాల్గొన్నారు.

దంతాలపల్లిలో

దంతాలపల్లి, డిసెంబర్ 25: భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని స్థానిక బీజేపీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేశ్, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల ఉప్పలయ్య, ఉపాధ్యక్షుడు అల్లం సాయికుమార్, మహిళ మోర్చా అధ్యక్షురాలు సరెడ్డి రాణిరెడ్డి పాల్గొన్నారు

హిందూత్వ శక్తులను తుదముట్టించాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 25 : లౌకిక పార్టీలు బలపడుతూ హిందూత్వ శక్తులను తుద ముట్టించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్‌సెంటర్‌లో నందు మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందించాల్సిన హక్కులను లేకుండా చేసింది మనుస్మృతి మాత్రనని, పేద మధ్య తరగతి వర్గాలు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. బీజేపీ పార్టీని రాజకీయంగా ఓడించి మనువాద సిద్ధాంతాలు లేకుండా చేయాలన్నారు. కార్యక్రమంలో బోడ లక్ష్మణ్ నాయక్, హనుమంతు, యాకయ్య, గణేశ్, సురేశ్, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

మనుస్మృతిప్రతులను దహనం చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

అమ్మఒడి ఆశ్రమానికి బియ్యం అందజేత

దంతాలపల్లి, డిసెంబర్ 25: పెద్దముప్పారంలోని అమ్మఒడి అనాథ ప్రేమ శరణాలయానికి నర్సింహులపేట మండలం కౌసల్యదేవిపల్లికి చెందిన ఎర్రుల హరీశ్ క్రిస్మస్ పండుగా సందర్భంగా సోమవారం 25 కిలోల బియ్యం, పండ్లు అందజేశారు. తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పవన్‌కుమార్, తొర్రూర్ అ డ్వకేట్ తలారి గౌస్, సంతోష్ పాల్గొన్నారు

బియ్యం అందిస్తున్న హరీశ్

కేసముద్రం : పూర్వ విద్యార్థులు

పెద్దవంగర: సమ్మేళనంలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

కేసముద్రం, డిసెంబర్ 25 : మండల కేంద్రంలోని శ్రీఅరవింద జూనియర్ కళాశాలలో 2000-2002 విద్యా సంవత్సరంలో ఇంటర్ చదివిన విద్యార్థులు సోమవారం స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, పిన్నిరాము, పట్ల కరుణాకర్, రడం దిలీప్, కొత్త కొండ రవి, వర్ష గోయల్, భయ్యా హేమలత, బీ అనిత, భార్గవి , కవిత, మనోహర్ రెడ్డి, కృష్ణమాచారి, బీ రవి బానోత్ శ్రీనివాస్, నరేశ్, గుర్రం నరేందర్, విజయ్, బీ బాలాజీ , ఉమ, స్వరా జ్యం, దీప, నాగవాణి ఉన్నారు.

అవుతాపురంలో..

పెద్దవంగర: మండలంలోని అవుతాపురం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000-2001 పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం ఘనంగా జరిగింది. రూ.10వేల విలువ చేసే సామగ్రిని పాఠశాలకు అందజేశారు. పూర్వ విద్యార్థులు సంతోష్, సోమన్న, మల్లేశం, కిషన్, హరీశ్, రజిత, సరిత, స్వర్ణలత, అనిత, ప్రేమలత పాల్గొన్నారు.

తొర్రూరులో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

పేదలకు దుప్పట్ల పంపిణీ

తొర్రూరు, డిసెంబర్ 25 : దేశ మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి అంత్యో దయ అభివృద్ధి ప్రదాత అని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పుసాల శ్రీమాన్ అన్నారు. వాజ్‌పేయి జయం తి సందర్భంగా సోమవారం బీజేపీ నాయకులతో కలిసి ఆయన డివిజన్ కేంద్రంలోని గుడిసెవాసులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్, జిల్లా అధికార ప్రతినిధి శంకర్, అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి రాజేశ్, బీజేపీ మహబూబాబాద్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా కన్వీనర్ అలిసేరి రవిబాబు, రూరల్ మండల అధ్యక్షుడు బచ్చు సురేశ్, బీజేవైఎం అర్బన్ మండల అధ్యక్షుడు కాగు నవీన్, ప్రధాన కార్యదర్శి నూకల నవీన్, బీజేపీ, బీజెవైఎం నాయకులు మంగళపల్లి యాకయ్య, రాజు, శేఖర్, విజయ్‌కుమార్, గట్ల భరత్, ఉపేందర్, శీలం శ్రీనాథ్, నడిగడ్డ సందీప్ పాల్గొన్నారు.

స్వెటర్లు పంపిణీ చేస్తున్న సేవా తరుణి ప్రతినిధులు

నిరుపేదలకు అండగా లయన్స్

తొర్రూరు, డిసెంబర్ 25 : లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి నిరుపేదలకు అండగా ఉంటుందని అధ్యక్షురాలు వజిన పల్లి శైలజ అన్నారు. సోమవారం క్రిస్మస్ సందర్భంగా క్లబ్ ప్రధాన కార్యదర్శి తుమ్మూరు శ్రీదేవిరెడ్డి తల్లి గ్రండ విజయ జ్ఞాపకార్థం ఆమె కుమార్తుల ఆర్థిక సహకారంతో డివిజన్ కేంద్రంలోని సేవా భారతి విద్యార్థులు 20 మందికి స్వెటర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు అరుణ, రేణుక, విజయ, లయన్ యాకయ్య, లయన్ కృష్ణమూర్తి, సేవా భారతి సందీప్, డీ మాధవి, ఎన్ అనసూయ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఇరుముడికి హాజరైన ప్రజాప్రతినిధులు

అయ్యప్ప మాల ఇరుముడి పూజలు..

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 25 : మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి ఇరుముడి పూజలు సోమవారం నిర్వహించారు. పట్టణంలోని అయ్యప్ప స్వామి గుడిలో జరిగిన ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, పట్టణ భక్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యాదగిరి

స్వాతంత్ర్య సమరయోధుడికి ఘన నివాళి

కురవి, డిసెంబర్ 25: స్వాతంత్ర్య సమరయోధుడు పోతుగంటి రామస్వామి ఆశయ సాధనకు కృషి చేయాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదగిరి అన్నారు. సోమవారం నేరడ గ్రామంలో పోతుగంటి వీరస్వామి సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులు సింగు రమేశ్, ముత్తు లింగం, పద్మాకర్, ముత్తయ్య చారి పాల్గొన్నారు.

మండల తాపీమేస్త్రీ సంఘం సభ్యులు

మండల భవన నిర్మాణసంఘం ఎన్నిక

ఇనుగుర్తి, డిసెంబర్ 25 : నూతన భవన నిర్మాణ మండల సంఘాన్ని సోమవారం దుంపల రాజయ్య అధ్యక్షతన ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం సోమవారం తెలిపారు. ఇనుగుర్తి మండల అధ్యక్షుడిగా సొప్పరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఒడపెల్లి కొండయ్య,ఉపాధ్యక్షుడి ముత్యాల శ్రీనివాస్, కోశాధికారి మేకల హరికృష్ణ, కార్యవర్గ సభ్యులుగా దుంపల రాజు, ఎల్లయ్య, డీ రాజేందర్, ఉత్తేపు శ్రీను, ఇస్లావత్ శంకర్, నలమాస యాకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఇరుముడితో కొండగట్టు వెళ్తున్న హనుమాన్ భక్తులు

కొండగట్టుకు హనుమాన్ మాలధారులు

నర్సింహులపేట, డిసెంబర్ 25 : మండలంలోని పడమటిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్యామతండాకు చెందిన హనుమాన్ భక్తులు సోమవారం కొండగట్టుకు పయనమయ్యారు. గురుస్వాములు వీరూనాయక్ స్వాములకు ఇరుముడి కట్టారు.